క్లుప్తంగా

తేనెటీగల పెంపకంపై శిక్షణ

నంద్యాల (సెంట్రల్): స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానంలో ఐటీడీఏ, ఆర్‌ఏఆర్‌ఎస్ సంయుక్తంగా నిర్వహిస్తున్న తేనెటీగల పెంపకంపై ఏడు రోజుల పాటు జరిగే శిక్షణకు ఐటీడీఏ పీఓ రవీంద్రనాథ్‌రెడ్డి శనివారం ప్రారంచారు. శ్రీశైలం, మహానంది, అహోబిలం,గాజులపల్లి నుంచి 70 మంది చెంచులు పాల్గొనంటారన్నారు.

బోధనలో మెళకువలు ప్రదర్శించాలి

నంద్యాల(న్యూటౌన్): ఆంధ్రప్రదేశ్ కళాశాల విద్యాశాఖ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులకు ఆంగ్ల మాధ్యమ బోధనపై శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టిందని, ఇందులో నేర్చుకున్న మెళకువలను తరగతి గదిలో వినియోగించాలని ప్రిన్సిపాల్ శశికళ పేర్కొన్నారు. పట్టణంలోని పీఎస్సీ కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణ శిబిరం శనివారం ముగిసింది.

సమస్యల పరిష్కారానికి కృషి

చాగలమర్రి: ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి తెలిపారు. శనివారం ఆయన స్థానిక పీఆర్‌టీయూ కార్యాలయంలో డైరీ ఆవిష్కరించారు.

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

ఆళ్లగడ్డ: భార్య కాపురానికి రాలేదని మనస్థాపంతో భర్త రాగిరి నరసింహులు (30) ఆత్మహత్య చేసుకునన సంఘటన అహోబిలం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. రాగిరి నరసింహులుకు కొలిమిగుండ్ల మండలం నందిపాడు గ్రామానికి చెందిన వెంకటేశ్వరితో వివాహం జరిగింది. గొడవల కారణంగా.. వెంకటేశ్వరి పుట్టింటికి వెళ్లిపోయింది. మనస్థాపానికి గురై శుక్రవారం రాత్రి ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. మృతుడి తల్లి రమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్ఐ నరసింహులు వివరించారు. అలాగే.. కోటకందుకూరు గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్ట్ చేశామని రూరల్ ఎస్ఐ నరసింహులు తెలిపారు. సాల్మన్‌తో పాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకొని రూ.3,600 నగదు స్వాధీనం చేసేకుని రిమాండ్‌కు తరలించామన్నారు.

యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



విద్యార్థినులకు మెమొంటోలు అందజేస్తున్న ఎంపీ

నంద్యాల(వ్యవసాయం): యువత నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి సూచించారు. శనివారం స్థానిక రామకృష్ణ పీజీ కళాశాలలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ లెవెల్ యువ ఉత్సవ్ 2023-24 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీ హాజరై మాట్లాడతూ యువత జాతీయ భావాలను, దేశభక్తిని, సంప్రదాయాలను అలవర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు జిల్లాస్థాయిలో యంగ్ ఆర్టిస్టు, యంగ్ రైటర్, ఫొటోగ్రఫీ తదితర పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి ఎంపీ బహుమతులు అందజేశారు. రామకృష్ణారెడ్డి, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి రాహుల్‌రెడ్డి పాల్గొన్నారు.

టీకాలు సక్రమంగా వేయాలి



సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ

గోస్పాడు: చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను సక్రమంగా, సకాలంలో వేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ కాంతారావు నాయక్ సూచించారు. మండలంలోని కానాలపల్లె గ్రామంలో శనివారం నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఔట్ పేషెంట్ల నమోదు, స్టాక్ రిజిస్టర్లు, విటమిన్-ఏ ద్రావణం డోసులు ఇచ్చిన రిజిస్టర్లు పరిశీలించి పలు సూచనలు చేశారు.

మదరసాకు విముక్తి



మదరసా తాళాలను నిర్వాహకులకు అప్పగిస్తున్న సబిహా పర్వీన్

బొమ్మలసత్రం: కొన్నేళ్లుగా బాలాజీ కాంప్లెక్స్‌లో ఉన్న చౌక్ మసీదు స్థలంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు ముస్తాక్ మౌలానా అహమ్మద్ నిర్వహిస్తున్న మదరసాను వక్ఫ్‌బోర్డు అధికారులు ఆయన చెర నుంచి విడిపించారు. శనివారం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ ఆదేశాల మేరకు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి సబిహా పర్వీన్ చౌక్ మసీదు స్థలాన్ని ధర్మకర్తలకే అప్పజెప్పారు. ఆమె మాట్లాడుతూ మదరసాపై చౌక్ మసీదు ధర్మకర్తలు కోర్టుకు వెళ్లారన్నారు. కోర్టు తీర్పు ధర్మకర్తలకు అనుకూలంగా రావడంతో పాటు వక్ఫ్ బోర్డు కమిటీ ఆదేశాల మేరకు తిరిగి చౌక్ మసీదు స్థలాన్ని, మదరసాను ధర్మకర్తలు ఇమ్రాన్, జావీద్‌లకు శనివారం అప్పజెప్పారు. స్టేట్ వక్ఫ్‌బోర్డు అసిస్టెంట్ కార్యదర్శి మహమ్మద్ అలీ, డీఎస్పీ మహేశ్వరరెడ్డి, సీఐలు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి



పురాస్కారాలు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే గంగుల

ఆళ్లగడ్డ: విద్యతోనే పేదరికం దూరమవుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. స్థానిక వైపీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమంలో భాగంగా సన్మానించారు. రెండు తరగతుల్లో ఆరుగురికి పురస్కారాలు అందజేసి సత్కరించారు. ఎంపీపీలు గజ్జల రాఘవేంద్రారెడ్డి, అమర్‌నాథరెడ్డి, వసీం, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు నాయబ్‌రసూల్, మరియమ్మ, ఎంఈఓ శోభావివేకవతి ఉన్నారు. అలాగే మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జగనన్న విద్యా కానుక పంపిణీ చేశారు.

జగనన్న పథకాలు దేశానికే ఆదర్శం



మల్లెంవారి వీధిలో మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

చాగలమర్రి: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక సచివాలయం-1పరిధిలోని 4వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో స్థానిక నాయకుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి పథకాలు అందుతున్న తీరు, లబ్ధి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ వ్యవస్థను అధ్యయనం చేసేందుకు పాండిచ్చేరికి చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు వచ్చారంటే అవి ఎంత విజయవంతం అయ్యాయో తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆర్.వీరభద్రుడు, వైస్ ఎంపీపీ ముల్లా.రఫీ, ఉప సర్పంచ్ షేక్ సోహెల్, రఫీ, నాయకులు ముల్లా ఖాదర్‌బాషా, వార్డు మెంబర్లు ముల్లా బురాందీన్, డి మన్సూర్, ఎంపీడీఓ మహబూబ్ దౌలా, ఇన్‌చార్జ్ ఈఓఆర్‌డీ సుదర్శనరావు పాల్గొన్నారు.

సచివాలయంలో రిజిస్ట్రేషన్లు ప్రారంభం

శిరివెళ్ల: గోవిందపల్లె గ్రామ సచివాలయంలో భూములు, ఇంటి స్థలాల అమ్మకాలు, కొనుగోలు రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైంది. శనివారం ఇంటి స్థలం కొనుగోలు చేసిన రమేష్‌కు రిజిస్ట్రేషన్ చేసి, వాటి పత్రాలను సచివాలయ కార్యదర్శి రాజుకుమార్ అందజేశారు.

వ్యక్తి అరెస్ట్

ఉయ్యాలవాడ : మండలంలోని మాయలూరు గ్రామానికి చెందిన రామాంజనేయరెడ్డితో పాటు మరో ముగ్గురిని ముందస్తుగా అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. శనివారం ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల 12న మాయలూరు గ్రామంలో 822-1 సర్వే నంబర్‌లో 11 మందికి పట్టాలు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. లబ్ధిదారులకు స్థలాలను చూపేందుకు రెవెన్యూ అధికారులు కొలతలు వేయబోగా టీడీపీ నాయకుడు రామాంజనేయరెడ్డి, మరో ముగ్గురు వీఆర్‌ఓ వెంకటలక్ష్మితో వాగ్వాదానికి దిగారు.

నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి

నంద్యాల(న్యూటౌన్): నాడు-నేడు పనులను వేగవంతంగా చేయాలని జేసీ నిశాంతి విద్యాశాఖ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఫీల్డ్ ఇంజినీర్లను ఆదేశించారు. శనివారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆమె మాట్లాడుత పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించాలన్నారు. డీఈఓ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ నెలాఖరులోగా పనులన్నీ పూర్తి చేయాలని కోరారు.

నాలుగు బస్సులు సీజ్

నిబంధనలు పాటించని రెండు ప్రైవేటు బస్సులు, రెండు స్కూల్ బస్సులను సీజ్ చేసినట్లు నంద్యాల ఆర్‌టీఓ శివారెడ్డి తెలిపారు. శనివారం రవాణా శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సీటింగ్ కెపాసిటీ ఎక్కువగా ఉండి నాన్ ఏసీ బస్సు.. ఏసీ బస్సుగా తిరుగుతుండటంతో సీజ్ చేశామన్నారు. పర్మిట్ లేని బేతంచెర్లలో రెండు, ఆత్మకూరులో ఒక స్కూల్ బస్సును సీజ్ చేసినట్లు చెప్పారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న సోమువీర్రాజు

నంద్యాల(వ్యవసాయం): బీజేపీ నాయకులు,కార్యకర్తలు గ్రామ, మండల, పట్టణ, జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సూరజ్ గ్రాండ్ హోటల్‌లో జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే శక్తి తమ పార్టీకి మాత్రమే ఉందన్నారు. మ్మడి జిల్లా అధ్యక్షుడు బుడ్డా శ్రీకాంతరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శబరి, ఇంటి ఆదినారాయణ, రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

త్వరలో పసుపు కొనుగోళ్లు

రుద్రవరం: కనీస మద్దతు ధరతో ప్రభుత్వం పసుపు కొను గోలు చేయనుండటంతో రైతులు దరఖాస్తు చేసుకున్నారని ఉద్యానశాఖ అధికారి నరేష్ కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఆలమూరు గ్రామానికి చెందిన 79 మంది రైతులు పసుపు విక్రయించుకునేందుకు ఇటీవల రైతు భరోసా కేంద్రంలో సీఎం యాప్‌లో దరఖాస్తు చేసుకు న్నారు. వారి దరఖాస్తుల మేరకు శనివారం ఉద్యానవాఖ అధికారి, మార్క్‌ఫెడ్ అధికారి బ్రహ్మానందరెడ్డి గ్రామానికి చేరుకొని రైతులతో మాట్లాడి పసుపు నిల్వను, నాణ్యతను పరిశీలించారు.

పండ్ల తోటలతో రైతులకు లాభదాయకం

ఉయ్యాలవాడ : వ్యవసాయానికి అనుబంధంగా పండ్ల తోటలు సాగు చేస్తే రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని అల్లూరు గ్రామంలో పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. 5 ఎకరాల్లోపున్న సన్న, చిన్నకారు రైతులు పండ్ల తోటలు సాగు చేస్తే ప్రభుత్వం ఎకరాకు రూ.90 వేల నుంచి రూ.1.10 లక్షల వరకు మూడు సంవత్సరాల పాటు సాగు నిర్వహణ నిమిత్తం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. మండలానికి 75 ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేసుకునేందుకు అనుమతివ్వగా 20 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారని ఏపీఓ రవిప్రకాష్ తెలిపారు

ప్రతి ఒక్కరూ ఆణిముత్యం కావాలి

శిరివెళ్ల: విద్యార్థులు విద్యలో రాణించి ఆణిముత్యాలుగా పేరు గాంచాలని సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షురాలు మందాల రాధిక అన్నారు. శనివారం వీరారెడ్డిపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నగదు, మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. పదో తరగతి ఫలితాల్లో వెంకట వీరేంద్ర 477 మార్కులు సాధించగా రూ.3 వేల నగదు, మెడల్, ప్రశంసాపత్రం అందచేశారు. 421 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచిన అనంతలక్ష్మికి రూ. 2 వేలు, 401 మార్కులు సాధించిన చరణ్‌తేజకు రూ. వెయ్యి అందజేశారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఉయ్యాలవాడ: మండలంలోని ఆర్.జంబులదిన్నె, ఉయ్యాలవాడ, సుద్దమల్ల, ఇంజేడు గ్రామాల్లో వెలిసిన శ్రీ అభయాంజనేయస్వామి, లక్ష్మీనరసింహ కంబగిరి స్వామి, శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఆయా గ్రామాల్లో భక్తులు ఉదయాన్నే ఆలయాలకు చేరుకుని కుంకుమార్చన, ఆకుపూజ, అభిషేకాలు చేపట్టారు. అర్చకులు లక్ష్మణస్వామి, భాస్కరశర్మ, కమలేష్‌శర్మ, అనంతయ్య భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఫిజికల్ డైరెక్టర్‌గా దేవేంద్ర



దొర్నిపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్‌గా దేవేంద్ర బాధ్యతలు స్వీకరించారు. 8 నెలలుగా 700 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలకు పీడీ, పీఈటీ పోస్టు ఖాళీగా ఉంది. ఇటీవల జరిగిన బదిలీల్లో ఆయన పేరుసోముల జెడ్పీహెచ్ఎస్ నుంచి వచ్చారు. ఈయన పని చేసిన పాఠశాలల్లో చాలా మంది విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పతకాలు సాధించారని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు.

బాస్కెట్ బాల్ ఎంపిక పోటీలు

పాణ్యం: స్థానిక ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజీలో ఎస్ఆర్ బాస్కెట్ బాల్ అకాడమీ నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-18 బాలుర ఎంపిక పోటీలను డాక్టర్ ఈ వి.అశోక్ కుమార్, నంద్యాల జిల్లా బాస్కెట్ బాల్ సంఘం కార్యదర్శి పి.వెంకటేష్ శనివారం ప్రారంభించారు. వెంకటేష్ మాట్లాడుతూ 42 మంది బాలురు పాల్గొన్నారని, ప్రతిభ చూపిన క్రీడాకారులకు ఈ నెల 19 నుంచి 22 వరకు కోచింగ్ క్యాంప్‌లు,అనంతరం ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 23 - 25 వరకు గుంటూరులోని బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.